క్లుప్తంగా

ఆపదలో అండగా..



నగదు అందజేస్తున్న నాయకులు

దుబ్బాక: రాయపోల్ మండల పరిధిలోని సయ్యద్‌నగర్ గ్రామంలో పటాన్ గౌస్‌కు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైన విషయం తెలిసిందే. దీంతో నియోజకవర్గ మజీద్ కమిటీ అధ్యక్షుడు మౌలాలుద్దీన్, కమిటీ సభ్యులు బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.2వేల నగదును అందించారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ నాయకులు జహంగీర్, అల్తాఫ్, జాకీర్, సోహెల్, అంజద్, అఫ్జల్, తదితరులున్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

నంగునూరు(సిద్దిపేట): సిద్ధన్నపేట గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలుక తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా దాకూరి శ్రీనివాస్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, భూపాల్‌రెడ్డి, కే.తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, కే.రాజిరెడ్డి ఎన్నికయ్యారు.

చౌటపల్లి, ధర్మారం గ్రామాలను హుస్నాబాద్‌లో కలపాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లి, ధర్మారం గ్రామాలను హుస్నాబాద్‌లో విలీనం చేయాలని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు సంవత్సరాల క్రితం ఉమ్మడి మండలంలోని కొన్ని గ్రామాలను కలుపుకొని నూతనంగా అక్కన్నపేట మండలాన్ని ఏర్పాటు చేశారన్నారు. హుస్నాబాద్‌కు దగ్గరగా ఉన్న గ్రామాలను సైతం అక్కన్నపేటలో కలపడంతో మొదటి నుంచి ఆ గ్రామాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వచ్చారన్నారు. అధికారం ఉందని అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లుగా గ్రామాలను విలీనం చేస్తే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పలు గ్రామాలను హుస్నాబాద్‌లో కలపాలని హితవు పలికారు. లేనిపక్షంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమబాట పడతామని హెచ్చరించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

మర్కూక్(గజ్వేల్): మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన విజయేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం రూ.29వేలు ఆర్థికసాయం అందించారు. స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, స్వామి, రాజు, కరుణాకర్, సురేశ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన మానెపల్లి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా దహన సంస్కారాలకు ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నంద శ్రీను, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ కనకరాజు, బీఆర్ఎస్ నాయకులు దండు సోమయ్య, ఇలిటం రాజు, జీడికంటి రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కమిటీ ఇన్‌చార్జ్‌ల నియామకం

బెజ్జంకి(సిద్దిపేట): మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల చేరికల కమిటీ ఇన్‌చార్జ్‌లుగా చింతకింది శ్రీనివాస్‌గుప్తా, బోయినిపెల్లి శ్రీనివాస్ రావులను నియమిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరుతో ప్రజలతో పాటు వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌పై ఆకర్షితులవుతున్నారని వారిని పార్టీలో చేర్పించి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

ఘనంగా ఉగాది వేడుకలు

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ ఉగాది ఉత్సవాలను బుధవారం జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన పంచాంగ శ్రవణం విన్నారు. ఈ తెలుగు సంవత్సరంలో పరిస్థితులు ఏవిధంగా ఉండనున్నాయో ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అదేవిధంగా ప్రతి ఇంట్లో పిండి పదార్థాలను, షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని కుటుంబ సభ్యులతో కలిసి సేవించారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం



హుస్నాబాద్‌లో పంచాంగం చదివి వినిపిస్తున్న అర్చకులు



దుబ్బాకటౌన్: పంచాంగం వింటున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



హుస్నాబాద్‌రూరల్: మహ్మదాపూర్‌లో పంచాంగాన్ని వినిపిస్తున్న పండితులు



నంగునూరు(సిద్దిపేట): రాంపూర్‌లో..



గజ్వేల్‌రూరల్: మహంకాళి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తదితరులు



చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులో..



జగదేవ్‌పూర్(గజ్వేల్): తిగుల్‌లో..



మద్దూరు(హుస్నాబాద్): లద్నూరులో..



సిద్దిపేట బీజేఆర్ చౌరస్తా సమీపంలో పచ్చడి సేవిస్తున్న కుటుంబ సభ్యులు



దుబ్బాకలో పచ్చడి తయారుచేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత



మిరుదొడ్డి(దుబ్బాక): పంచాంగ శ్రవణం చదువుతున్న వేద పండితుడు

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేటలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు దరిపల్లి శ్రీను ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి ఫ్లెక్సీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. శాలివాహన చక్రవర్తి గొప్ప పరిపాలకుడన్నారు. త్వరలోనే జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నార్లపురం తిరుపతి, జిల్లా వృత్తి విభాగ అధ్యక్షుడు కట్కూరి రవీందర్, పైలేట్ ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ విజయ్, జిల్లా యువజన వర్కింగ్ అధ్యక్షుడు శనిగరం ఆంజనేయులు, సిద్దిపేట నియోజకవర్గ కో–కన్వీనర్ శనిగరం మహేశ్, జిల్లా సహాయక కార్యదర్శి రేణికుంట రమేశ్, జిల్లా నాయకులు రాదారం నాగరాజు, దరిపల్లి శ్రీనివాస్, దరిపల్లి నాగరాజ్, దరిపల్లి ప్రసన్న, రాజు, దరిపల్లి శ్రీనివాస్, వర్కోల్ రాములు, రాదారం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సిద్దిపేటరూరల్: మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శాలివాహన చక్రవర్తి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తిరుపతి, పోచయ్య, నర్సయ్య, భిక్షపతి, వెంకటేశ్, సతీశ్, నగేశ్, లింగం, రంజిత్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్: పచ్చడిని పంపిణీ చేస్తున్న హిందూ వాహిని నాయకులు

ఉగాది పచ్చడి వితరణ

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో భక్షాలు, ఉగాది పచ్చడి వితరణ చేశారు. ప్రజలందరూ ఎంతో సంతోషంతో భక్షాలు, పచ్చడి ఆరగించాలని, ఈ ఏడాది వర్షాలు కురిసి సిరులపంటలతో ఉండాలని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా సహా సంయోజక్ పూదరి వెంకటేశ్, నాయకులు ప్రశాంత్, అక్కు శ్రీనివాస్, భాస్కర్, మణిదీప్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగ పుస్తకం ఆవిష్కరణ



పంచాంగ పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని మహామ్మాయి ఆలయంలో బుధవారం వేదాస్ (విశ్వకర్మ ఎంప్లాయీస్ డెవలప్ సర్వీస్) ఆధ్వర్యంలో పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ శివరామాచారి, తుమ్మనపల్లి శ్రీనివాస్(అడ్వకేట్), తంగళపల్లి నర్సయ్య, ఆలయ అర్చకులు శంకరాచార్యులు, వేదాస్ రాష్ట్ర నాయకులు గోపాలాచారి, తంగళపల్లి వేణు, రాజు, ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలి

సిద్దిపేటకమాన్: రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పోలీసు అధికారులకు మెమోరాండం అందజేసినట్లు టీపీసీసీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కలిమొద్దీన్ తెలిపారు. మసీదుల వద్ద పారిశుధ్యం, వీధిలైట్లు, నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు, అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సిద్దిపేట పోలీసులకు బుధవారం మెమోరాండం అందజేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు అజ్మత్, రమేశ్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్‌లో దివంగత నరేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతగా దేవులపల్లి క్రికెట్ టీం నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం ఫైనల్ మ్యాచ్‌లో దేవులపల్లి, అన్నారం టీంలో పోటీపడగా దేవులపల్లి గ్రామ క్రికెట్ టీం సభ్యులు విన్నర్‌గా నిలవడంతో రూ. 20వేలు నగదు, కప్ అందజేశారు. రన్నర్ టీం అన్నారంకు రూ. 10వేలు నగదుతో పాటు కప్ బహూకరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగన్, నాయకులు సంతోష్‌గౌడ్, తిరుపతిరెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, రాజు, రాజాగౌడ్, సత్తయ్య, శివరాజ్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న దివంగత సర్పంచ్ వడ్ల శ్రీనివాస్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, సర్పంచ్ కాజీపేట రాజేందర్ ప్రారంభించారు. దివంగత సర్పంచ్ జ్ఞాపకార్థం మూడు రోజుల పాటు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమలో గ్రామస్తులు లక్ష్మణ్, వెంకట్రాములు, రమణ, బాలింగం యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కప్‌తో విజేత టీం, నిర్వాహకులు

ముదిరాజ్ సంఘం ఏకగ్రీవం

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని బందారంలో ముదిరాజ్ సంఘం ఎన్నికలు బుధవారం ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షుడిగా నీల వెంకటేశ్, కోశాధికారిగా గుర్రాల రామస్వామి, ఉపాధ్యక్షుడిగా రాగుల నర్సింలు ఎన్నికయ్యారు. అనంతరం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు జక్కుల అరుణాకర్, ఉపాధ్యక్షుడిగా నీల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నీలమల్లేశం, కోశాధికారిగా జావ శ్రీనివాస్, సలహాదారులు రాగుల దుర్గయ్య, నీల నారాయణ, నీల కిష్టయ్య, నీల ఆంజనేయులు, రాగుల మల్లేశం, జనగామ కనుకయ్య, నీల యాదగిరి, నీల హరీశ్, నీల వెంకటేశంలు ఎన్నికయ్యారు.



వెంకటేశ్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న సంఘం సభ్యులు

రోడ్డుపైనే కరెంట్ స్తంభం

దుబ్బాక: పట్టణంలోని ముస్తాబాద్ ప్రధాన రహదారిలో లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహం సమీపంలో విద్యుత్ అధికారులు కరెంట్ స్తంభాన్ని రోడ్డుకు ఆనుకొని ఏర్పాటు చేశారు. స్తంభం రోడ్డుపైనే ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు, తరుచూ ఇబ్బంది పడుతున్నారు. స్తంభం ఏర్పాటు చేసే సమయంలో గుంతలు తీసిన మట్టిని సైతం అధికారులు తొలగించక పోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మట్టిని తొలగించమని అధికారులకు విన్నవించుకున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే సమస్య తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డుపై ఏర్పాటు చేసిన కరెంట్ స్తంభం

నిరుపయోగంగా అంగన్‌వాడీ భవనం



నిరుపయోగంగా ఉన్న అంగన్‌వాడీ భవనం

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 11వ వార్డులో లక్ష రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం నిరుపయోగంగా మారింది. నూతనంగా నిర్మించిన భవనాన్ని వినియోగంలోకి తేకపోవడంతో అద్దె ఇంట్లోనే అంగన్‌వాడీ సెంటర్–3ను కొనసాగిస్తున్నారు. దీంతో పిల్లలకు ఇబ్బంది తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతనంగా నిర్మించి అంగన్‌వాడీ నూతన భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆలయ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నర్సాపూర్: మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో వెలిసిన సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని చేపట్టే ఉత్సవాల వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. స్థానిక బస్టాండ్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు హరిప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా హరిప్రసాద్‌శర్మ మాట్లాడుతూ.. 30న సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం, 31న సామూహిక సత్యనారాయణ వ్రతాలు, పల్లకిసేవ, ఏప్రిల్ 1న శ్రీరామహవనం, శ్రీచండీ సప్తశతి హవనం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో హరిప్రసాద్ శర్మ, వాల్‌పోస్టర్ ముద్రణ దాత నరేష్‌యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు సంజీవ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధులున్నా.. పనులు ఆలస్యం

- అధ్వాన్నంగా లింగంపేట రోడ్డు
- పట్టించుకోని అధికారులు
- ప్రజలకు తప్పని ఇబ్బందులు

తొగుట(దుబ్బాక): గ్రామాల రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. వాహనదారులు, ప్రజలకు ఇబ్బంది తప్పడం లేదు. మండలంలోని లింగంపేట రోడ్డు పూర్తిగా ధ్వంసమై నడవలేని దుస్థితి నెలకొంది. నిధులున్నా రోడ్డు మరమ్మతులు ఎందుకు చేపట్టడం లేదంటూ ఈ నెల 15న నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు పంచాయతీరాజ్ శాఖ ఏఈని నిలదీశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా అధికారుల అలసత్వం మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మండలంలోని రోడ్లు భారీ వాహనాలు తిరగడంతో ధ్వంసమయ్యాయి. దీంతో ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు రూ.కోట్లు మంజూరు చేసింది. కాగా లింగంపేట రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ.1.03 కోట్లు మంజూరు చేసింది. 21–6–2022 తేదీన నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.
- దీంతో పంచాయతీరాజ్ శాఖ అధికారులు టెండర్ ప్రక్రియ నిర్వహించారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- మండల కేంద్రం నుంచి లింగంపేటకు సుమారు 3 కిలోమీటర్లు దూరం. లింగంపేట గ్రామస్తులు ఉదయం నుంచి రాత్రివరకు మండల కేంద్రానికి తమ అవసరాల కోసం తిరుగుతుంటారు.
- రోడ్డు పాడవడంతో ప్రజలతో పాటు విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.
- గతంలో దుబ్బాక నుంచి మిరుదొడ్డి మండలం అందె నుంచి లింగంపేట, తొగుట మీదుగా సికింద్రాబాద్‌కు బస్‌ల సౌకర్యం ఉండేది. దీంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు విద్యార్థులు ఉదయం వచ్చి సాయంత్రం తిరిగి వెళ్లేవారు.
- బస్ రద్దు కావడంతో గజ్వేల్ వెళ్లాల్సిన విద్యార్థులు మిరుదొడ్డి మండలంలోని అల్వాల వరకు సుమారు 5కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి అక్కడి నుంచి బస్‌లో గజ్వేల్‌కు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా మరమ్మతులు ప్రారంభం కావడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



తొగుట లింగంపేట రోడ్డుపై గుంతల్లో నిలిచిన నీరు

ఇబ్బంది పడుతున్నాం



లింగంపేట మీదుగా సికింద్రాబాద్‌కు వెళ్లే బస్ రద్దు కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. రోడ్డు గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురువుతున్నారు. విద్యార్థులు కూడా ఇబ్బందుల పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

– సయ్యద్ అన్సర్, ద్విచక్ర వాహనదారుడు, లింగంపేట

చర్యలు తీసుకుంటాం

తొగుట లింగంపేట రోడ్డు మరమ్మతులు చేపట్టేలా శాఖా పరంగా చర్యలు తీసుకుంటున్నాం. మరమ్మతులు చేపట్టాలని కాంట్రాక్టర్‌పై వత్తిడి తీసుకొస్తున్నాం. ఒక్క కాంట్రాక్టర్‌కు రెండు, మూడు పనులు రావడంతో పనులు చేపట్టలేకపోతున్నారు. త్వరలో పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

– రామకృష్ణారెడ్డి, ఏఈఈ పంచాయతీరాజ్ శాఖ, తొగుట